నిల్చి, యీ గట్టువాయింతి, బలిమిం బట్టc బోవుటయు, నతం డవ్వాలుcగంటిం గనుంగొని, 'నీకు నాయాన...అంటకు' మనిన, 'నోయి, మనోహరాంగ! నే నంటుcబడినదానను గాను; నిన్నంటిననేమి?' యనుటయు 'నో యమ్మా! యటంటc గాదు. మదీయ జనకుం డంటినపిమ్మట నిన్నంటc దగ'దనుటయు, 'అంటుమీాతి నిన్నంటకుండిన, మేనంబ్రాణంబులు గెంటక నెటులుండు? మేలుమేలు! నా మేలు దీటు సేయక నేలు, మేలా జాల, మేలా జాలిం బెట్టుట?' యని, దీనత్వంబుదోపc బలుకుచు, వింతవింత చెయ్వులం గులుకుచుc, గీలెడలించిన జంత్రింపు బొమ్మ కైవడి, నాతని యురంబున వ్రాలి మోహాంబుధిం దేలి, కెమ్మోవిం గ్రోలం గమకించుటయు, 'హా మహాదేవ!' యనుచు, నా గజగామిని రెండు భుజంబులు రెండు చేతులం బట్టి త్రోయం బోవు నవ్వు డవ్వనిత, మణి కంకణంబు మెఱయ, నా రాచపట్టి హారంబట్టు దుప్పటిc జుట్టిపట్టుకొని, కూర్చుండcబెట్టి, 'నను కన్నులవిలుమన్నీని బన్నంబుల పాలుచేసి కదలcజూచిన న్విదలనిత్తునే? నా కన్నుల కఱవుం దీర్చిన నీమేను కౌcగిటc జేర్చుకొనకయే, వీనుల తేనియలుc జిలుకc బలుకు నీ నోటికి బహుమానంబుగా నా తియ్యవాతెఱ విందుసెయ్యకయే, కప్పురంపువాసనలం గుప్పు నీ కమ్మకెమ్మోవికి సమ్మానంబుగా నే ముద్దాడకయే, నామనోభావంబుc గఱచు నీదు హావభావంబులకు మెచ్చుcగా నీవి నియ్యకయే, నిన్నుం బోవనిత్తునే? రమ్మురమ్ము: వేగిరమ్ము మానుము. కులుకుకోకిల నణంచు గళరవంబుపలుకులుసారు మొలనూలి గంటలనాదులు వినక నీకుc బోవందగ' దను మాటల వాడికోలంబులు, చెవులలోనాటం దిమ్మవట్టి సొమ్మసిలి, క్రిమ్మఱం దెలిసి, యమ్మంత్రి నందను వాక్యంబులు నిక్కంబు ఆర్యోనని విన్నంబోయి, కన్నీరుగారc బెదవులు దడుపుచు, పులుకుపులుకునం జూచి, పలుకుపలునకుం దైన్యంబు దొలుక, 'నేcజెల్ల, సతీమతల్లీ! నీవు పినతల్లివని వచ్చినందుల కెట్టి ఫలంబుగలిగె, నెదుటివారి యుల్లంబెఱుంగక నీమాటలాడ నెట్టు నోరాడె? మేల తల్లడిల్లెదవు; నీవు తల్లివి నేను తనూజుండ, తల్లియుం దైవసమానంబు. అదియునుం గాక, యొరులచేడియలు నాకుం దోcట్టువులు! యీా

